క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం రాము, పీడీ

చీపురుపల్లిరూరల్(గరివిడి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్–17 బాలికల కబడ్డీ పోటీలకు గరివిడి మండలం కాపుశం బాం ఉన్నత పాఠశాలకు చెందిన పదోతర గతి విద్యార్థినులు పప్పల పావని,పాదిలాపు అనూష ఎంపికయ్యారని హెచ్‌ఎం డి.రాము సోమవారం తెలిపారు. అలుగోలు లో ఇటీ వల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఈ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి,రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 24 నుంచి 26 వరకు చిత్తూరు జిల్లాలోని చౌడ ప్పల్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిం చనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తర పున వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థినులను హెచ్‌ఎంతో పాటు పీడీ ఉద య్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బం ది అభినం దించారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



సర్టిఫికెట్లతో విద్యార్థినులు

గంట్యాడ: దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రాథమిక, మధ్యమ పరీక్షల్లో కొఠారుబిల్లి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కన బరిచారు. సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ఈ పరీక్షల్లో పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థినులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినులను ఎస్‌ఓ అల్లు జ్యోతి, హిందీ పండిట్ ఎస్.సంతోషి అభినందించారు.

బాధితులకు సహాయం



బాధితులకు బియ్యం, నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టుబట్టల తో మిగిలిన అయిదు కుటుంబాలకు గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ సమకూ ర్చిన బియ్యం,నగదును ఎమ్మెల్యే బొత్స అప్ప లనరసయ్య సోమవారం అందజేశా రు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.1,000 నగదు ఇచ్చారు. ఎంపీపీ చల్లా చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకా శరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, నాయకుడు మీసాల తులసీరాం తదితరులు పాల్గొన్నారు.


బావుల వద్ద ఇసుక తవ్వితే చర్యలు



చంపావతి నదిలో తాగునీటి బావులను పరిశీలిస్తున్న పోలీసులు

మెంటాడ(గజపతినగరం రూరల్): చంపావతి నదిలోని తాగునీటి బావుల చుట్టూ ఇసుక తవ్వకాలు చేపట్టరాదని,ఎవరైనా తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని ఎస్‌ఈబీ ఎస్‌ఐ అప్పారావు హెచ్చరించా రు. పురిటిపెంట గ్రామంలోని చంపావతి నదిలో ఉన్న తాగు నీటి బావులను స్థానిక ఎస్‌ఐ గంగరాజు, ఇతర సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలిం చారు. తాగునీటి బావుల చుట్టూ ఇసుక తవ్వ కాలు చేప ట్టడం వల్ల భవిష్యత్‌లో నీటి ఇబ్బం దులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఈప్రాంతంలో ఇసుకను తవ్వవద్దని స్థానికు లకు సూచించారు. నాయకుడు మండల సురే ష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం



వైద్యపరికరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఆస్పత్రుల ఆధునికీక రణతో పాటు పరికాలు అందిస్తోం దని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.45లక్షల విలువైన వైద్య పరికరాలను సోమవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పడకల ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచామన్నారు. ఆస్పత్రిని మ రింత అభివృ ద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బి.వెంకట రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర రావు,ఆర్ఎంఓ గౌరి రామలక్ష్మి, సీనియర్ వైద్యులు సునీల, అరుణకుమారి,వసుద పాల్గొన్నా రు.

ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదా..?

- గజపతినగరం నియోజకవర్గంలో అభివృద్ధి, రోడ్ల కోసం రూ.780 కోట్లు ఖర్చు చేశాం
- రూ.119 కోట్లతో ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు
- నాడు–నేడులో భాగంగా రూ.37.95 కోట్లతో పాఠశాలల ఆధునికీకరణ
- దుష్ప్రచారం చేస్తున్న టీడీపీ,జనసేన నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.780 కోట్లతో నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామాల్లోకి వెళ్లకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయ కుండా టీడీపీ,జనసేన పార్టీ నేతలు ఇళ్లలో కూర్చొని నియోజకవర్గం లో ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని, రోడ్లు బాగా లేవని ఎల్లో మీడియా ద్వారా దుష్ప్రచారం చేయడానికి వారికి సిగ్గుగా అనిపించట్లేదా అని మండిపడ్డారు. అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీ నేతలకు ప్రజలే చెంప చెల్లు మనిపించి, రానున్న ఎన్నికల్లో బుద్ధిచెబుతార ని అన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.780 కోట్లతో చేపట్టిన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, నాడు– నేడు పనులు, ఆస్పత్రుల భవనాల నిర్మాణం, ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు టీడీపీ, జనసేన నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

కోట్ల రూపాయలతో రహదారుల పునరుద్ధరణ

నియోజకవర్గంలో అధ్వానంగా తయారైన గ్రామీణ రహదారులకు మరమ్మతులు చేయకుండా గత టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా... తాము అధికా రంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయలు వెచ్చించి తారురోడ్లను పునరుద్ధరించామని, పలుగ్రామాలకు ప్రధాన రహదారులను అనుసంధానిస్తూ కొత్తగా రోడ్లు నిర్మించామని ఎమ్మెల్యే బొత్స చెప్పారు. బోనంగి గ్రామానికి రూ. 65 లక్షలతో, గొట్లాం నుంచి నీలావతి గ్రామానికి రూ.56లక్షలు, సాలిపేటకు రూ.86లక్షలు, పాతబగ్గాంకి రూ.1.70 కోట్లు, జాతీయరహదారి–26 నుంచి సీతారామపురం గ్రా మానికి రూ. 1.90 కోట్లతో రోడ్డు పనులు పూర్తిచేశామని చెప్పారు. రూ.95 లక్షలతో మరుపల్లి నుంచి పెద కాదకు వెళ్లే రోడ్డును, రూ.70 లక్షలతో షికారుగంజి నుంచి పి.లింగాలవలసకు, రూ.98లక్షలతో దత్తి, రూ.60 లక్షలతో వంగర, రూ.71లక్షలతో చౌదంతివలస,రూ.33 లక్షలతో చిన్నరాజేరు, రూ. 39 లక్షలతో వింద్యావాసి గ్రామానికి, రూ.55 లక్షలతో గింజేరుకు, రూ.66 లక్షలతో గుడివాడ, రూ. 25 లక్షలతో పి.ఎస్.ఆర్.పురం, రూ.33లక్షలతో కె.కొత్తవలస, రూ. 60లక్షలతో జిన్నాం నుంచి ఎం.కొత్తవలస గ్రామాల రోడ్లు పూర్తిచేశామని చెప్పారు. జా మి మండలంలోని కాలంరాజు పేట రోడ్డు పనులు కూడా పూర్తయ్యాయన్నారు. నరవ–జగ్గాపురం రోడ్డును రూ.2.55 కోట్లతో, నెలివాడ–కెరటాం రో డ్డును రూ.3.98 కోట్లతో, రూ.76 లక్షలతో ముద్దూ రు రోడ్డును అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. గజ పతినగరం మండలంలో లింగాలవలస నుంచి కెంగువ వరకు రోడ్డు పనులకు రూ.7 కోట్లు మంజూరు చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

టీడీపీ వదిలేసిన పనులనూ పూర్తిచేశాం...

ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు గత టీడీపీ ప్రభుత్వం కొన్ని గ్రామాలకు రోడ్ల పనులు ప్రారంభించి మధ్యలో వదిలేస్తే... తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిచేశామని ఎమ్మెల్యే తెలిపారు. రొంపిల్లి నుంచి అగ్రహారం గ్రామానికి రూ. 33లక్షలు, పాతబగ్గాం–బంగారమ్మపేట రోడ్డును రూ.1.30 కోట్లు, భూదేవిపేట రోడ్డును రూ.86లక్షలతో, మెంటాడ ఆర్‌ఎండ్‌బీ రోడ్డు నుంచి కొనిశ గ్రామానికి రూ.1 50 కోట్లతో, తుమికాపల్లి– మల్లునాయుడుపేట రోడ్డును రూ.93లక్షలతో, దత్తి– గుచ్చిమి రోడ్డును రూ. 55లక్షలు, మరడాం రో డ్డును రూ. 68 లక్షలు, ఎస్.చింతాడవలస రో డ్డును రూ.93లక్షలు, దాసుపేట రోడ్డును రూ.1.40 కోట్లతో పునరుద్ధరించామని పేర్కొన్నారు. టి.బూర్జివలసకు రూ. 3కోట్లుతో రోడ్డు వేయించామని వివరించారు.అలాగే రూ. 3.90 కోట్లతో పట్రువాడ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించామని, ఎంతోకాలంగా గజపతినగరం వాసులు ఎదురు చూస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని కూడా రూ.40కోట్లతో చేపడుతున్నామని చెప్పారు.

- నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ పథకం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మంజూరు చేసిన రూ.119 కోట్లతో ఇంటింట కుళాయి పనులు చేపడుతున్నామని అన్నారు. పలుగ్రామాల్లో ఈ పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు,
- నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడులో భాగంగా అభివృద్ధి చేసేందుకు రూ. 37.95 కోట్లు ఖర్చు చేశామన్నారు.
- గజపతినగరంలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచి, రూ.17కోట్లతో భవనాలు నిర్మిస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైన్‌లు నిర్మిస్తున్నామని, టీడీపీ, జనసేన నాయకుల గ్రామాల్లోకి వెళ్లి చూసి మాట్లాడాలని బొత్స హితవు పలికారు. జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీమండల అధ్యక్షుడు బూడి వెంకటరావు,పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎస్.పైడిరాజు,సీనియర్ నాయకులు మండల సురేష్,బెల్లాన త్రినాథరావు,కె.రామునాయుడు,జి.జగదీశ్వరరావు, ఇనుమలరాజు, తదితరులు పాల్గొన్నారు.

మారోమ్రోగిన శివనామస్మరణ

కార్తీకమాస మొదటి సోమవారం సందర్భంగా ఆలయాల్లో శివనామస్మరణ మారోమ్రోగింది. గజపతినగరం, చీపురుపల్లి,ఎస్.కోట నియోజకవర్గాల్లోని శివాలయాలకు వేకువజాము నుంచే భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. ధ్వజస్తం భాలు,ఆలయ ఆవరణలోని తులసి కోటలు, ఉసిరి, రావిచెట్ల వద్ద మహిళలు దీపా రాధన చేశారు. – గజపతినగరం/ చీపురుపల్లి/ ఎస్.కోట సాక్షి నెట్‌వర్క్



వేపాడ మండలంలోని బొద్దాం ఉమాబ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



దత్తిరాజేరు మండలంలోని కోమటిపల్లి సోమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గుర్ల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గజపతినగరం శివాలయంలో దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు



జామిలో పూజలందుకుంటున్న త్రిపురాంతకస్వామి



బొండపల్లి మండలంలోని నెలివాడ . శివాలయంలో క్యూలో ఉన్న భక్తులు



జామి మండలంలోని భీమసింగి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహిళల దీపారాధన

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

మెంటాడ(గజపతినగరం రూరల్): ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలకు ప్రభుత్వం చేపడుతున్న సమగ్రభూరీసర్వేతో పరి ష్కారం ల భించనుందని జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. ముచ్చర్ల గ్రామంలో భూరీసర్వే పనులను సోమవా రం ఆయన ప్రారంభించారు. సర్వే సిబ్బందికి రైతు లు సహకరించాలని కోరారు. సచివాలయ సిబ్బం ది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యుల సహాయం

శృంగవరపుకోట: మరుపల్లి అగ్ని ప్రమాద బాధితుల ను రెడ్‌క్రాస్ సొసైటీ ఎస్.కోట సబ్‌డిస్ట్రిక్ట్ బ్రాంచ్ సభ్యులు సోమవారం పరామర్శించారు. బాధితులకు టార్పాలిన్‌లు,చీరలు,తువ్వాళ్లు, దుప్పట్లు అం దజేశారు. జిల్లా రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్ సూర్యారావు,ఎస్.కోట సబ్‌డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్‌పర్సన్ డాక్టర్ వరలక్ష్మి, కోశాధికారి వెంకన్నబాబు, ఎంసీ మెంబర్ జోగారావు, కార్యదర్శి జి.ధనుంజయ్ పాల్గొన్నారు.

పేదల కోసం జగనే మళ్లీ రావాలి

పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజక వర్గాల్లోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు. సచివాలయాల వద్ద ప్రజాప్రతిని ధులు సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. స్థానిక నాయకులు, గ్రామపెద్దలతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. – గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: దేవాడలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, తదితరులు



గుర్ల: గూడెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



బొండపల్లి:గొట్లాంలో నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



జామి: జాగరంలో సంక్షేమపథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరయు, నాయకులు



దత్తిరాజేరు: పెదకాదలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి



గంట్యాడ: గొడియాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ హైమావతి, పార్టీ నాయకులు



మెంటాడ(గజపతినగరరూరల్): కాలంరాజుపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక



చీపురుపల్లిరూరల్(గరివిడి): తాటిగూడలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



వేపాడ: దబ్బిరాజుపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విజ్ఞాన్ని పంచే గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రజాప్రతినిధులు, ఎంఈఓలు, అధికారులు, ఉపాధ్యాయులు అన్నారు. గ్రంథాలయ వారోత్స వాల ముగింపు సందర్భంగా చీపురుపల్లి, గుర్ల, జామి, కొత్తవలస, గంట్యాడ, ఎల్.కోట, దత్తిరాజేరు, ఎస్.కోట, గరివిడి మండల కేంద్రాల్లోని శాఖా గ్రంథాలయాల్లో, బొండపల్లి మండలంలోని దేవుపల్లి గ్రంథాలయంలో లైబ్రేరియన్‌ల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం,క్విజ్ తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. చీపురుపల్లిలో వారం రోజులపాటు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులను సత్కరించారు.

– చీపురుపల్లి/ గుర్ల/జామి/ కొత్తవలస/ బొండపల్లి/ శృంగవరపుకోట/గంట్యాడ/ లక్కవరపుకోట/దత్తిరాజేరు/చీపురుపల్లిరూరల్(గరివిడి)/గజపతినగరం



చీపురుపల్లి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ శిరీష, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధారాణి



గుర్ల: విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈఓ రామారావు



జామి: జామిలో వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు



గజపతినగరం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ విమలమ్మ



కొత్తవలస: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈఓ శ్రీదేవి, తదితరులు



బొండపల్లి: దేవుపల్లిలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులుకు బహ్యమతులును ప్రధానం చేస్తున్న హెచ్.ఎం.రమణమూర్తి



శృంగవరపుకోట: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న అతిథులు



గంట్యాడ: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం రూనీస్



లక్కవరపుకోట: విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు



దత్తిరాజేరు: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న లైబ్రేరియన్ రాజు, హెచ్‌ఎం రామునాయుడు

వీఓఏ కుటుంబానికి సాయం



మృతురాలి భర్త నాయుడుకి నగదు అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ఐకేపీలో బుక్‌కీపర్‌గా(వీఓఏ) ప నిచేసిన మండలంలో ని కల్లేపల్లి గ్రామానికి చెం దిన గోకేడ మహేశ్వరి ఆ రు నెలల క్రితం హత్యకు గురయ్యింది. మృతు రాలి కుటుంబానికి ఆ దుకునేందుకు లక్కవర పుకోట, వేపాడ, జామి, కొత్తవలస, ఎస్.కోట, గంట్యాడ మండలాల్లోని ఐకేపీలో పని చేస్తు న్న ఏపీఎంలు, సీసీలు, బుక్ కీపర్లు చందాలు ఎత్తుకొని రూ.50వేలు సమకూర్చారు. ఈమొత్తాన్ని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు చేతుల మీదుగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మృతురాలి భర్త నాయుడుకి సోమవారం అందజేశారు. కల్లేపల్లి సర్పంచ్ గోకేడ మునలనాయుడు, చందులూరు, పోతంపేట ఎంపీటీసీలు యడ్ల కిశోర్, భూమిరెడ్డి స్వామినాయు డు, వైఎస్సార్‌సీపీ నాయకులు భూమిరెడ్డి రామారావు, నక్క కృష్ణ, ఆరు మండలాల వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.